keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

ఆదివారం 26, ఫిబ్రవరి 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## కళ్యాణలక్ష్మి దేశానికే

# ఆదర్శం..



- **జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు**

(వనం నాగయ్య-కెరటం న్యూస్) :

మధిర మండలానికి చెందిన వివిధ గ్రామాల కళ్యాణ లక్ష్మి చెక్కుల ను శనివారం నాడు మధిర తహశీల్దార్ కార్యాలయంలో అధికారులు,మధిర మండల పట్టణ వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతి నిధులతో కలిసి నేరుగా లబ్ధిదారులకు పంపిణి చేయడం జరిగింది. ఈ సదర్భంగా మాట్లాడుతూ దేశం ఎక్కడ లేని విధంగా తెలంగాణా లో కళ్యాణ లక్ష్మి పథకం ఓక పేద ఇంటి ఆడబిడ్డకు మేన మామ ల రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టారు అని మిగతా 2లో..



## ఆయకట్టు చివర భూములకు

# సాగర్ నీరందించాలి

- సీఈ కార్యాలయం వద్ద రైతులు 6గంటల పాటు ధర్నా
- పూర్తి స్థాయిలో సాగర్ జలాలు విడుదల చేసి సరఫరా చేయాలి
- వారబందీ విధానం ఎత్తివేయాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్

5వ పేజీలో..

## ప్లీనరి నిర్ణయాలతో

# కాంగ్రెస్ బలోపేతం

- క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ వైపు యువత
- మహిళలు సైతం అదే బాటలో...
- సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జావేద్

2 లో



## మావోయిస్టుల

# మెరుపుదాడి

- **ముగ్గురు భద్రతా సిబ్బంది మృతి**

(దుమ్మగూడెం-కెరటం న్యూస్) :

తఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో శనివారం ఉదయం మావోయిస్టులతో జరిగిన ఎదురు కాల్పులలో ముగ్గురు భద్రతా సిబ్బంది మరణిం చారు మరణించిన ముగ్గురు మిగతా 2లో..







# కళ్యాణలక్ష్మి దేశానికే ఆదర్శం..



(మొదటిపేజీ తరువాయి..)

అలాంటి గొప్ప నాయకుడికి మనందరం అండగా నిలిచి మన అందరి చల్లని దీవెనలు ముఖ్య మంత్రి కి అందించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు టీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# ఐదేళ్లు నిండిన పిల్లల్ని బడిలో చేర్చుకోవాలి

### - ఫ్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించాలి

### - ఎన్ఈపీ-2020ని తిరస్కరించాలి: టియస్‌యుటియఫ్

(ఖమ్మం ఎడ్యుకేషన్-కెరటం న్యూస్) :

ఐదు సంవత్సరాలు నిండిన పిల్లల్ని బడిలో చేర్చుకోవాలని, జాతీయ విద్యా విధానం 2020 ని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు జీవీ నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాల హక్కులను హరిస్తూ, దేశంలో ఉన్న భిన్నత్వాన్ని రూపుమాపే విధంగానూ, రాజ్యాంగ విలువలకు తిలోధకాలు ఇచ్చే విధంగానూ ఉన్న ఎన్.ఇ.పి - 2020ని నిర్ద్వంద్వంగా తిరస్కరించాలని, ఐదు సంవత్సరాలు నిండిన పిల్లల్ని బడిలో చేర్చుకోవాలని, మూడు సంవత్సరాల పిల్లలకు ఫ్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించి ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలని వారు విజ్ఞప్తి చేశారు. 2020 జాతీయ విద్యా విధానం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని వారు కోరారు.

## ప్లీనరి నిర్ణయాలతో

# కాంగ్రెస్ బలోపేతం





(రాయపూర్-కెరటం న్యూస్) :

మహిళలకు యువతకు పెద్ద పీట వేయాలని రాయపూర్ లో జరిగిన ప్లీనరిలో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయంతో అత్యంత సంతోషాన్ని కలిగించిందని ఖమ్మం సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జావేద్ అన్నారు. ప్లీనరీలో రాజనీతి, ఆర్థిక, మహిళల, యువతకు పార్టీ పదవుల్లో 50 శాతం ప్రాధాన్యతపై నిర్ణయం తీసుకోవడం అత్యంత ముదావహమని ఆయన చెప్పారు. ఈ నిర్ణయం వల్ల కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం అవుతుందని చెప్పారు. యువత, మహిళలు కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేస్తారనే నమ్మకాన్ని వెలిబుచ్చారు. కాగా, ఇదే సమయంలో .. అత్యంత క్లిష్టపరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ సారథ్య బాధ్యతలు చేపట్టి రెండుసార్లు పార్టీని కేంద్రంలో అధికారంలోకి తీసుకువచ్చిన సోనియమ్మ రాజకీయాలనుంచి వైదొలగుతానని చేసిన ప్రకటన అత్యంత బాధాకరమని మహమ్మద్ జావేద్ చెప్పారు.

రాయ్‌పూర్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ప్లీనరిలో పాల్గొన్న వివిధ రాష్ట్రాల ప్రతినిధులతో కలిసి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాల దుర్గాప్రసాద్, ఖమ్మం నగర అధ్యక్షులు టీపీసీసీ సభ్యులు మహమ్మద్ జావిద్ పాలేరు నియోజకవర్గం టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు, పుచ్చకాయల వీరభద్రం, వడ్డే నారాయణరావు, రాందాస్ నాయక్, సున్నం నాగమణి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ గౌడ్, ఇంకా ఖమ్మం ఎనిమిదో డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు, ఖమ్మం నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఏలూరి రవి తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న బాణోత్ మదన్ లాల్





(వనం నాగయ్య-కెరటం న్యూస్) :

వైరా మున్సిపాలిటీ లో పలు శుభకార్యాలలో వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ పాల్గొన్నారు.వైరా సొసైటీ డైరెక్టర్ దోంతేబోయన వెంకటేశ్వర్లు నూతన గృహప్రవేశ కార్యక్రమం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు సోమవారంలో జరిగింది .ఈ కార్యక్రమంలో పాల్గొన్న మదన్ లాల్ పూజా పూజా కార్యక్రమం పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం 12వ వార్డులోని వాసవి కళ్యాణ మండపంలో ఒకటో వార్డు కౌన్సిలర్ మరికంటి శివ దేడి కుమారి దంపతుల కుమార్తెల జలదిజ కార్తిక ,ఆరాధ్య ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను మదన్ లాల్ ఆశీర్వదించారు. అనంతరం ఖమ్మంలో మధుర నగర్ రోడ్ నెంబర్ 3 లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మా రోశయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మదన్ లాల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, 11వ వార్డు కౌన్సిలర్ పవిత్ర కుమారి, మాదినేని దుర్గాప్రసాద్ ,కొత్తా వెంకటేశ్వరావు, దొంతేబోయన గోపి,యంద్రతి గోపాలరావు ,ఏలూరు నరసింహారావు ,తోటకూర వీరబాబు నల్లమోతు లక్ష్మీనారాయణ, మడిపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### వైరా మండలంలో పలువురికి పరామర్శ

వైరా మండలంలో శనివారం వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ పర్యటించారు. గొల్లపూడి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన వీర కిరణ్ కుమార్, తాళ్లూరి అశోక్ లను పరామర్శించారు. గోవిందపురం గ్రామంలో చల్లా ఉపేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు, గన్నవరం గ్రామంలో ఇటీవల చేయడం శీలం వెంకటేశ్వర్లు రెడ్డి మరణించిన విషయం తెలుసుకొని అక్కడికెళ్లి వెంకటేశ్వర్లు రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైరా మునిసిపాలిటీ 2 వార్డులో కుంచల అనసూర్య (75)మరణించిన విషయం తెలుసుకుని అక్కడికి వెళ్ళి అనసూర్య భౌతిక ఖాయం వద్ద పూల మాల వేసి నివాళి అర్పించారు. పరామర్శించిన వారిలో మేడూరి రామారావు,మాదేనేని ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, గుజ్జర్లపుడి దేవరాజు,చల్లా నరసింహారావు, వీలసాగరం నరేష్, గుజ్జర్లపుడి నాగభూషణం, ఓర్సు నరసింహారావు,కోమరనేని వెంకటేశ్వర్లు, తిరుమల ధాస్, చంద్రం, నాగేశ్వరరావు, దోంతేబొయన గోపి యాదవ్, బండురు శ్రీను, శేషయ్య, నారపొగు కిరణ్, హరిదాసు కోటేశ్వరరావు, యంద్రతి గోపాలరావు, రోంటే రమేష్, చింతల నాగేశ్వరరావు, శీలం క్రిష్ణా రెడ్డి, చింతపల్లి వెంకన్న, మాజీ సర్పంచ్ కోరే వెంకటేశ్వర్లు, ఎలురి నరసింహారావు, శీలం వెంకట రెడ్డి, కోరే క్రిష్ణా, నల్లమొతు లక్ష్మి నారాయణ, మీర, కోరే రాజేష్,వల్లేపు రాము,బత్తుల వెంకటేష్, బత్తుల లింగా రావు, భండారు వాసు, వేముల వెంకటి, తమ్మిశెట్టి నరేష్ పాల్గొన్నారు.



## మావోయిస్టుల

# మెరుపుదాడి

(మొదటిపేజీ తరువాయి..)

భద్రతా సిబ్బంది లో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఏఎస్ఐ) కూడా ఉన్నారు. ఛత్తీస్‌గఢ్ పోలీసులు మరియు జిల్లా రిజర్వ్ గార్డ్ (డిఆర్‌జి ) బృందం ఈ ప్రాంతంలో మావోయిస్టు వ్యతిరేక కార్యక లాపాలలో భాగంగా సాధారణ పెట్రోలింగ్ కోసం శనివారం ఉదయం జేగురు గొండ నుండి కవాతు నిర్వహించారు ఈ క్రమంలో. ఉదయం 9 గంటల ప్రాంతంలో కుందేడ్ గ్రామ సమీపంలో మాట వేసిన మావోయిస్టులు జరిపిన ఆకస్మిక దాడిలో దళం చిక్కుకుంది. భీకర కాల్పులు జరిగాయి దీంతో భద్రతా సిబ్బంది తిరుగుబాటుదారులకు తగిన సమాధా నం ఇచ్చారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఓ అధికారి సహా ముగ్గురు భద్రతా సిబ్బంది మృతి చెందా రు మృతి చెందిన వారిలో. ఏఎస్సై రామురామ్ నాగ్, అసిస్టెంట్ కానిస్టేబుల్ కుంజం జోగా, సైనిక్ వంజం భీమాలుగా గుర్తించారు ఎదు రు కాల్పులు సంఘటన గురించి తెలుసుకున్న పోలీస్ ఉన్నతాధికారులు అప్రమత్తమై వెంటనే దంతేవాడ, సుక్మా నుంచి బలగాలను సంఘటన స్థలం వద్దకు పంపించారు. భద్రతా బలగాలు ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి.

# చిరునోముల, గార్లపాడు, తుటికుంట్ల గ్రామాలలో పర్యటించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మొదటిగా చిరునోముల గ్రామంలో మల్లికంటి రామ తులసి మరణించడంతో వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం నిమ్మ తోట బాల బాలశౌరి ఇటీవల మరణించడంతో చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతినీ తెలియజేశారు. అనంతరం జయరాజు ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం నిమ్మ తోట జనార్దన్ అనారోగ్యంతో ఉండడంతో వారిని పరామర్శించారు. బీరెల్లి కృష్ణ గారి తల్లి తులసమ్మ దశ దిన కర్మక హాజరై వారి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. గార్లపాడు గ్రామంలో గుడికందుల సావిత్రికి రూ.60,000లు, చాగంటి గోపయ్యకి రూ.25,000 లు రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ సిఫారసుతో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చొరవతో మంజూరైన రూ. 85000ల విలువ చేసి రెండు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం తూటికుంట్ల గ్రామంలో ఇటీవల మరణించినటువంటి దుంపల ప్రేమ్ కుమార్ గారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.







# చదువుతోనే మనిషికి సమున్నత స్థానం

**- ఏన్కూర్ గురుకుల పాఠశాల లో జరిగిన ఇంటర్మీడియెట్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం లో పూర్వ విద్యార్థి, ఖమ్మం ఉద్యాన అధికారి గుడిమళ్ల సందీప్ కుమార్**

**ఏన్కూరు, కెరటం న్యూస్ ప్రతినిధి**

చదువు మాత్రమే మన భవిష్యత్తు ను ఉన్నతంగా తీర్చి దిద్దుతుంది... సమాజంలో మనిషికి సమున్నత స్థానం కల్పిస్తుందనీ, క్రమ శిక్షణ తో చదివి తల్లి దండ్రులకు మంచి గుర్తింపు తేవాలని ఏన్కూర్ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థి, ఖమ్మం ఉద్యాన శాఖ అధికారి గుడిమళ్ల సందీప్ కుమార్ అభిప్రాయపడ్డారు. శనివారం గురుకుల పాఠశాల, కళాశాల లో ఇంటర్మీడియేట్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇదే పాఠశాలలో చదవటం విద్యార్థుల అదృష్టం అని, బయట ఉన్న విద్యా విధానం తో పోల్చితే గురుకుల విద్యా విధానం లో టీచర్లు చాలా బాధ్యత తో విధులు నిర్వహిస్తూ, సొంత పిల్లల్లా చూసుకోవటం అదృష్టం అని కొనియాడారు. ఎన్ని కష్టాలు ఎదురైనా, ఎన్ని శ్రమలు, ఆర్థిక ఇబ్బందులు వచ్చినా చదువుని ఆపొద్దు ని, చదువు ఉంటే నే మనకు సమాజం లో మంచి గుర్తింపు ఉంటుంది అనీ, చదువుకునే వారి కోసం అనేక వ్యక్తులు, సంస్థలు సహకారం చేయటానికి ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సందీప్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల అకాల మరణం చెందిన తన అమ్మ గారి పేరున ప్రతి సంవత్సరం పదవ తరగతి మరియు ఇంటర్మీడియెట్ లో ప్రతిభ కనపరచిన ఇద్దరు ప్రతిభ కలిగిన ఇద్దరు పేద విద్యార్థులకు 10 వేల రూపాయల చొప్పున రివార్డ్ ఇస్తా అని ప్రకటించారు. ఇంటర్మీడియేట్ విద్యార్థులు తమ తమ అనుభవాలను పంచుకున్నారు.. కొంతమంది చాలా ఉద్వేగం తో మాట్లాడారు. సాయంత్రం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గురుకుల కళాశాల మరియు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎస్ఎఫ్ఐ విద్యార్థులపై ఎబివిపి దాడిని ఖండించండి

**: ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి. ప్రవీణ్**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో విద్యార్థి సంఘ ఎన్నికలు నిన్న జరిగాయి. ఎస్ఎఫ్ఐ ఫ్యానెల్ ఎన్నికల పోస్టర్లును ఎబివిపి కి చెందిన రాజేందర్ నాయక్,ఆకాశ్ బాటి,సిద్ధం శుక్లా అనే విద్యార్థులు చింపివేశారు. ఈ పోస్టర్లను చింపవద్దని అడిగిన ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఆకాశ్ ను మద్యం మత్తులో యూనివర్శిటి హాస్టల్ కీటికీ అద్దాలు ధ్వంసం చేశారు. వారికి వారే అద్దాలను బ్రద్దలు కోట్టుకోని గాయాలు చేసుకోని ఎస్ఎఫ్ఐ దాడి చేసిందని ప్రకటించడం సిగ్గుమాలిన చర్య. దానికి నిరసనగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘట్టయ్య సెంటర్లోని నిర్మల హృదయ స్కూల్ ఎదుట ఏబీవీపీ గుండాల దిష్టిబొమ్మను దగ్నం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ కరోనా సమయంలో విద్యార్థులకు హస్టల్స్ ఇవ్వాలని ,యూనివర్శిటిలో ఉన్న హస్టల్స్, డిపార్ట్మెంట్ సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడింది. ఏన్నికలకు ముందే నిర్వహించిన జనరల్ బాడీ మీటింగ్ కూడా ఎబివిపి అడ్డుకున్నారు.అదే రోజు ఎస్ఎఫ్ఐ నాయకత్వంపై దాడికి ప్రయత్నం చేశారు. మళ్ళీ ఎన్నికల ముందు ఈ చర్యకు పాల్పడారు.యూనివర్శిటీలో శాంతియుతంగా ఉన్న వాతవరణాన్ని ఎబివిపి ఉద్రిక్తంగా మార్చుతుంది. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో విద్యార్థులపై ఎబివిపి దాడి చేస్తుంది. ఒక్క హెచ్.సి.యు.లోనే కాదు గతంలో ఢిల్లీ జెఎన్యూలో,ఎ.ఎం.యు లో కూడా కర్రలు, కత్తులతో దాడి చేశారు. అలాగే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో శాంతియత వాతవరణం ,విద్యార్థుల మద్య స్నేహాపూర్వక వాతవర ణాన్ని ఎబివిపి రెచ్చగొట్టి చెడిపే ప్రయత్నం చేస్తుంది. దళిత, సామాజిక విద్యార్థుల కూటమితో ఎన్నికల్లో ఉన్న ఎస్ఎఫ్ఐ ఫ్యానెల్ పై దాడి చేసేందుకు ప్రయత్నం చేస్తుంది.ఈ దాడిని విద్యార్థులు, ప్రజాస్వామిక వాదులు,మేథావులు ఖండించాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ కోరుతుంది. ఈ ఘట న నిరసనగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఎబివిపి గుండా గిరి నశించాలని ఆందోళన కార్యక్రమాలకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కమల్ నగర్ కన్వీనర్ తరుణ్ నాయకులు పోతర్ల ప్రశాంత్, ఉపేందర్, జగదీష్, రఘు, భరత్, చరణ్, రాజేష్, విక్రమ్, సంతోష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిరి చైతన్య జూనియర్ కళాశాల వార్షికోత్సవం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

త్రీ టౌన్ గుట్టల బజార్ లో గల సిరి చైతన్య జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ సోమయ్య అద్యక్షతన ఘనంగా జరిగాయి . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా ఎంప్లామెంట్ అధికారి కొండపల్లి శ్రీరామ్ , జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి , త్రీ టౌన్ సీఐ సర్వయ్య , కళాశాల చైర్మన్ కొప్పునరేష్ కుమార్ , వైస్ ప్రిన్సిపాల్ నరసింహరావు , డైరెక్టర్ కుటుంబరావు లు పాల్గొని మాట్లాడారు . జీవితంలో అతి కీలకమైన దశ విద్యార్థి దశ .ఏ నిర్ణయం అయినా విద్యార్థి దశ నుండి ప్రారంభం అవుతుందని , చిన్ననాటి నుండి విద్యతో పాటు క్రీడల్లో కుడా మక్కువ చూపించాలని , ప్రతి విద్యార్థి బాధ్యతగా చదివి కళాశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతి తేవాలని , మీ తల్లిదండ్రులు పడ్డ కష్టాలను పిల్లలు పడద్దని ఉద్దేశంతో ఎంతో కష్టపడి చదివిస్తున్నారని , తల్లిదండ్రు మీపై పెట్టుకున్న నమ్మకానికి ఓమ్ము చేయకుండా చాలా కష్టపడి మరింత పెద్ద చదువులు చదివి ఉన్నత స్థాయికి వెళ్ళాలని ఆకాక్షించారు . మనము ఎంత ఏదిగిన ఒదిగి ఉండాలని సూచించారు . ఇప్పుడు ప్రపంచమంతా డబ్బువైపే ప్రయాణిస్తుందని , కానీ డబ్బు శాశ్వతము కాదని , మనం నేర్చుకున్న విద్య సంస్కరణ శాశ్వతమన్నారు . విద్యార్థులు అధిక సెల్ ఫోను మరియు ఇతర విషయాల మీద దృష్టి తగ్గించి చదువు మీద పెట్టాలని అలాగే మత్తు పదార్థాలకు అలవాటు పడద్దని కోరారు . విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి . వచ్చిన అతిథుల చేతుల మీదుగా మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మెడల్స్ ను అందజేయించారు . ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు. రవిందర్ , శ్రీ నివాస్ , రామారావు , మధు తదితరులు పాల్గొన్నారు.







# చర్ల మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చెయ్యాలి

**వేసవి కాలం వరకైనా కనీసం ఒక ఫైర్ ఇంజెన్ అయినా చర్ల కు కేటాయించాలి**

**అగ్నిప్రమాదలకు గురి అయిన బాధిత ప్రజలకు తగు నష్టపరిహారం ఇవ్వాలి**

**దీక్షలకు మద్దతు తెలిపిన ప్రముఖులకు ప్రజాప్రతినిధులుకు వివిధ రాజకీయ పార్టీల నాయకులకు మీడియా మిత్రులకు ధన్యవాదములు**

**ఈ దీక్షకు మద్దతుగా ఫైర్ స్టేషన్ కావాలని ఏకగ్రీవం గా తీర్మానించిన సర్వసబ్య సమావేశానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు ధన్యవాదములు**

**CPIML ప్రజాపందా పార్టీ చర్ల మండల కమిటీ**



**చర్ల, కెరటం న్యూస్**

చర్ల మండలంలో సర్వసభ్య సమావేశం సాక్షిగా mpdo కార్యాలయం ముందు CPIML ప్రజపంథా పార్టీ చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో చర్ల మండలంలో ఫైర్ స్టేషన్ ఎర్పాటు చెయ్యాలని దీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా %ఎజూఅఎశ్రీ% ప్రజాపందా పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండా చరణ్ మాట్లాడుతూ ప్రతీ యాడాద్ది య%శీ%డాకాలం లో కనీసం 15 నుంచ్చి 20 వరకు చర్ల లో అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని చర్ల లో ఫైర్ స్టేషన్ లేనికారణంగా 55 కిలోమీటర్ లు దూరం అయిన భద్రాచలం నుండి ఫైర్ ఇంజన్ వచ్చేసరికి మొత్తం బూడిద అయ్యి బాధితులు రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్త%శీ% చేశారు. ఇటీవల కాలంలో కూడా దేవరపల్లి ల్లో ఒకరి ఇల్లు రాళ్లగూడెంలో గడ్డి వాము విజయకాలనిలో రైసుపేటలో రెండు ఎకరాల వరి కుప్ప సుబ్బంపేటలో హనుమంతు ఇల్లు లింగాపురంలో రెండు ఇల్లులు మొన్నటికి మొన్న ఇలా ఇటీవలకాలంలోనే పాత చర్ల లో ఇల్లు దగ్గ ం గన్నవరం కాలానిలో ఇళ్ళు దగ్ధం లింగాపురంలో గడ్డి వాము కాళిపోయాయి లక్షల రూపాయలు ప్రజల ఆస్తి కి నష్టం జరుగుతుం దని అన్నారు. మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ లేకపోవడమే ఈ నష్టానికి కారమణి అన్నారు. దొంగలు పడ్డా ఇంట్లో కొన్ని వస్తువులు మిగులు తాయని అగ్నిప్రమాదం జరిగితే సర్వస్వము కోల్పోవలసిందే అని అన్నారు. ఇంకా ఎన్ని ఇల్లు తగలపడిన తర్వాత ఈ అధికారులు స్పంది స్తారానీ ఎన్ని కుటుంబాలు రోడ్డునపడితే చర్లలో ఫైర్ స్టేషన్ ఎర్పాటు చేస్తారనీ ప్రజలు ఇంకా ఎన్ని సంవత్సరాలు ఈ బాధలు భరించాలని ప్రశ్నించారు. తక్షణమే చర్లలో అగ్నిమపాక కేంద్రం ఏర్పాటుకు ఏర్పాట్లు చెయ్యాలని అగ్ని ప్రమాదంకు గురి అయిన బాధితులను ప్రభు త్వం ఏ మాత్రం పట్టించుకోవడంలేదని విమర్శిం చారు. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని వారికి తగిన నష్టపరిహారం చెల్లించాలని 3 నెలలకు సరిపడా బియ్యం నిత్యావసర సరుకులు ఉచితంగా సరఫరా చెయ్యాలని,ఇంటి స్థలంల్లో ప్రభుత్వమే ఇల్లు నిర్మించ్చి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయంగా అవసరాల రీత్యా కనీసం వేసవికాలం వరకైనా ఒక ఫైర్ ఇంజెన్న్ని కేటాయంచాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షల పోరాటానికి ప్రజలు ప్రముఖులు ప్రజాప్రతి నిధులు వివిధ రాజకీయ పార్టీ ల నాయకులు విలేకరి మిత్రులు మద్దతు ఇచ్చి బలపరిచారని వారికి ధన్యవాదములు తెలిపారు. అలాగే ఈ దీక్షలకు మద్దతుగా సర్వసభ్య సమావేశం చర్ల లో ఫైర్ స్టేషన్ కావాలని తీర్మాణం చేసిందని ఈ తీర్మానానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు ధన్యవాదము లు తెలుపుతూ చర్ల మండల ప్రజలందరికీ ఐక్యత తో చర్ల కు ఫైర్ స్టేషన్ వచ్చే దాకా వచ్చేలాగా కృషి చెయ్యాలని అన్నారు.ఫైర్ స్టేషన్ సాధించేవరకు ప్రజాపంధ పోరాటం నిర్వహిస్తుందని తెలిపారు. ప్రజలు సహకరించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో చర్ల మండల mpp గీదా కోదండ రామయ్య ఎంపీటీసీ లు సర్పంచ్ లు, cpiml పార్టీ మండల నాయకులు లంకా. వెంకట్ పాలెం చుక్కయ్య పార్టీ నాయకులు ఇర్ప బాబురావు మునిగాల శివ చల్లా బాలు చింతా గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 28న గ్రామపంచాయతీ కార్మికుల చలో హైదరాబాద్ : సిఐటియు



**చర్ల, కెరటం న్యూస్**

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 12వ తేదీ నుండి ప్రారంభమైన పంచాయితీ కార్మికుల పాదయాత్ర ముగింపు సభ సమస్యల పరిష్కారం కోసం హైదరాబాదులో మహా ధర్నాకు ఫిబ్రవరి 28వ తేదీన గ్రామపంచాయతీ కార్మికులందరూ హాజరుకావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మేరకు పంచాయతీ కార్మికులందరు ధర్నాకు వెళుతున్నట్టు మండల పంచాయతీరాజ్ అధికారి రామకృష్ణ కి లేఖను అందజేశారు. పంచాయతీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కారో బార్లు బిల్ కలెక్టర్లు ప్రత్యేక స్టేటస్ ఇచ్చి గుర్తించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించాలని సిఐటియు గా ఆయన డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తుందని ఆయన విమర్శించారు. సమస్యల పరిష్కారం కోసమే 12వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్త పాదయాత్ర నిర్వహిస్తున్నామని సమస్యలు పరిష్కారం చేయకపోతే పాదయాత్ర ముగింపు తర్వాత నిరవధిక సమ్మె చేయటానికి గ్రామపంచాయతీ కార్మికులు సిద్ధంగా ఉన్నారని సిఐటియు తెలిపింది. ఆదివారం సెలవు పండగ సెలవులను వర్తింపజేయాలని కార్మికులందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని అర్హులైన వారందరినీ పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి నెల మొదటి వారంలో వేతనాలు ఇవ్వాలని ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు చెల్లించాలని సిఐటియుగా డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 28న జరిగే పాదయాత్ర ముగింపు సభ మహా ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు గా ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చర్ల మండల గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు విజయరాజు, కళ్యాణ్, నరసింహారావు, ప్రసాద్, త్రిమూర్తి నాగరాజు, ముకుందం పాల్గొన్నారు.

# సిపిఎం నేత చావా అప్పారావుకు పోతినేని, నున్న నివాళి



**నేలకొండపల్లి,కెరటం న్యూస్**

మండలంలోని మోటాపురం గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ నేత చావా అప్పారావు(78) శుక్రవారం గుండెపోటుతో మరణించారు విషయం తెలుసుకున్న సిపిఐఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ముతాపురం చేరుకొని అప్పారావు భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ అప్పారావు పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకిత భావంతో పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ఆయన మరణం పార్టీ అభివృద్ధికి తీరని లోటు అన్నారు, పార్టీ అభివృద్ధికి అప్పారావు చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భౌతికకాయాన్ని సందర్శించిన వారిలో సిపిఐ(ఎం) బి వి కే శ్రీనివాసరావు వాసిరెడ్డి వీరభద్రం బాగా అజిత చావకోటేశ్వరరావు చావా వెంకటేశ్వరరావు ఇంటూరి అశోక్, బెల్లం లక్ష్మి, ఏలూరి రంగారావు, గుడిమళ్ల మధు, చావా అజయ్ బాబు తదితరులు ఉన్నారు.



# రంగయ్య ఆశయ సాధనకు ఉద్యమించాలి

**బిజెపి మతోన్మాద భావజాలాన్ని తిప్పి కొట్టాలి**

**సిపిఐ(ఎం) పాలేరు డివిజన్ ఇన్చార్జి బండి రమేష్ పిలుపు**



**నేలకొండపల్లి,కెరటం న్యూస్**

సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు ప్రజానాట్యమండలి కళాకారుడు మారుతి రంగయ్య ఆశయసాధనకు ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సిపిఐ(ఎం) పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపు నిచ్చారు. శుక్రవారం రాత్రి మండలంలోని గువ్వలగూడెం గ్రామంలో మార్తి రంగయ్య 23వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు గ్రామానికి చెందిన అమరవీరులు రాచకొండ రామదాసు, మారుతి రామసంఘం, షేక్ రంజాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ మండల నాయకులు మారుతి కొండలరావు అధ్యక్షతన జరిగిన సభలో బండి రమేష్ మాట్లాడుతూ రంగయ్య తన చిన్నతనం నుండే ప్రజానాట్యమండలి కళా రంగం పట్ల ఆకర్షితుడై తన గళం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ప్రజలను ప్రజా సమస్యలపై చైతన్యవంతం చేశారన్నారు. కళ కళ కోసం కాదు ప్రజల కోసం అంటూ నినదీస్తూ నమ్మిన సిద్ధాంతం ఆశయం కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. సిపిఐ(ఎం) పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో పార్టీ అభివృద్ధికి నిబద్ధతతో పని చేశారన్నారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కులం పేరుతో, మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు. దేశంలో అనేక మతాలు, కులాలు ఉంటూ ప్రతి ఒక్కరు సోదరభావంతో మతసామరస్యాన్ని ప్రతిబింబించేలా ఉన్న భారతదేశాన్ని ఒకే మతంగా, ఒకే పార్టీగా హిందూ దేశంగా మార్చేందుకు ప్రయత్నిస్తుందన్నారు. దేశంలో ఆర్ఎస్ఎస్ ఆదేశాల మేరకు హిందూత్వ భావజాలాన్ని ప్రజల మీద బలవంతంగా రుద్దేందుకు పూనుకుందన్నారు. మనుధర్మ శాస్త్రాన్ని ప్రవేశపెట్టి ప్రజల మీద ప్రయోగించి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను బానిసలుగా మార్చేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. మూడోసారి బిజెపి అధికారం చేపడితే దేశంలో ప్రజలు స్వేచ్ఛగా బ్రతికే పరిస్థితి ఉండదన్నారు. బిజెపి దాని అనుబంధ ఆర్ఎస్ఎస్ అనుసరిస్తున్న అసమర్థ విధానాలను, హిందుత్వ భావజాలాన్ని ప్రజలంతా ముక్తకంఠంతో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు పాడిన పాటలు ప్రజలు ఆలోచింపచేసాయి. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి మండల కార్యదర్శులు నండ్రా ప్రసాద్, కెవి రామిరెడ్డి, డేగల వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు నూతలపాటి అప్పారావు, శాఖ కార్యదర్శి మారుతి సూర్యనారాయణ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సదానందం, నామా లక్ష్మీనారాయణ, నందిగామ కృష్ణ, వేగినాటి వెంకటేశ్వర్లు, రవి, గాదె వెంకటేశ్వరరావు, గ్రామ నాయకులు గుడిపల్లి నవీన్, బోనగిరి గోపి, షేక్ నాగులుమీరా తదితరులు పాల్గొన్నారు.

# ఆయకట్టు చివర భూముల్లో పంటలు ఎండకుండా సాగర్ జలాలు అందించాలి

**సి.ఇ. కార్యాలయం వద్ద రైతులు 6గంటలు పాటు ధర్నా**

**పూర్తి స్థాయిలో సాగర్ జలాలు విడుదల చేసి సరఫరా లో ఆఫ్ ఆన్ (వారబంది)విధానం ఎత్తివేయాలి**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్**





**ఖమ్మం, ఫిబ్రవరి 25, కెరటం న్యూస్**

సాగర్ ఆయకట్టు చివర భూములకు సాగునీరు అందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ ముదిగొండ మండలం వల్లాపురం, గంధసిరి గ్రామ రైతులు శనివారం ఖమ్మం ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కార్యాలయం వద్ద ఆరు గంటలు పాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా లో సాగర్ ఆయకట్టు పరిధిలో మొక్కజొన్న పంట ఎండిపోతున్న అధికారులు స్పందించడం లేదని అన్నారు. సాగర్ ఎడమ కాలువకు 11000 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేయాలని అందులో 7000 క్యూసెక్కుల నీరు ఖమ్మం జిల్లా ఆయకట్టు కు అందించాల్సిన బాధ్యత ఉందని అలా కాకుండా కేవలం రెండున్నర వేల క్యూసెక్కుల నీరు విడుదల చేయడం వల్ల బ్రాంచి కాలువలు తూములకు నీరు అందడం లేదని, అరకొరగా నీరు వచ్చిన జిల్లా అధికారులు ఆన్ ఆఫ్ వారబంది విధానం ద్వారా సాగర్ జలాలు సరఫరా చేయడం వల్ల ఆయకట్టు చివర భూములకు సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు. ఖమ్మం జిల్లా లో సాగర్ ఆయకట్టు కు విడుదల చేయాల్సిన ఏడు వేల క్యూసెక్కుల నీరు విడుదల చేయాలని ఆన్ ఆఫ్ వారబంది విధానం ఎత్తివేసి సాగర్ జలాలు మార్చి చివరి వరకు నిరంతరాయంగా సరఫరా చేయాలి అని డిమాండ్ చేశారు. పాలేరు రిజర్వాయర్ నీటి సామర్థ్యం తక్కువ అవుతున్న ప్రభుత్వం పట్టించుకోకుండా 13.5 అడుగులు కు నీటి సామర్థ్యం తక్కువ అవుతుంది అని సాగునీరు పూర్తి స్థాయిలో నిలుపుదల చేయడం సరికాదని అన్నారు. ఎండలు తీవ్రత ఎక్కువ అవుతున్న సందర్భంలో సాగు నీరు అవసరం పెరుగుతున్నది అని మొక్కజొన్న పంట గింజ పోసుకునే దశలో ఉంది అని, నాలుగు, ఐదు రోజులు నీరు అందకపోతే ఖమ్మం జిల్లాలో లక్ష ఎకరాల్లో మొక్కజొన్న దెబ్బ తింటుంది అని అన్నారు. చీఫ్ ఇంజనీర్ శంకర్ నాయక్ కార్యాలయం లో అందుబాటులో లేకపోవడం పాలేరు రిజర్వాయర్ వద్ద ఉండటంతో రైతులు ఆరు గంటల పాటు నిరసన కొనసాగించారు. చీఫ్ ఇంజనీర్ శంకర్ నాయక్ కు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వల్లాపురం, గంధసిరి రైతులు సమస్యలను ఫోను ద్వారా వివరించారు. సాగునీటి సమస్యలు వెంటనే పరిష్కారం చేస్తామని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఖమ్మం జిల్లా సాగర్ ఆయకట్టు సమస్య వివరించామని అదనపు నీరు విడుదలకు ప్రయత్నం చేస్తున్నాం అని చివరి భూములకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి వరప్రసాద్, రైతులు గోపాల్‌రావు, సురేష్, రమేష్, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు సతీష్ వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

# 27న ఖమ్మంలో సిపిఎం జిల్లా ప్లీనం



**సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరు!**

**ఖమ్మం, ఫిబ్రవరి 25, కెరటం న్యూస్**

సిపిఎం పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం ( ప్లీనం) ఈనెల 27వ తేది సోమవారం ఉదయం 10 గంటలకు, ఖమ్మం నగరంలోని ,యన్.ఎస్.పి.క్యాంప్ లో గల మంచికంటి హాల్ నందు జరుగుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్లీనరీ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, జిల్లా ప్రజా సంఘాల ఫ్రాక్షన్ కమిటీ సభ్యులు, హెూల్ టైమర్స్ మరియు జిల్లా సెంటర్ శాఖా కార్యదర్శులు హాజరు అవుతారని తెలియజేశారు. లిప్లీనం లో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. సుదర్శన్ రావు గార్లు పాల్గొంటారని తెలిపారు. ప్లీనరీ సమావేశంలో ప్రధానంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సిపిఎం వైఖరి - పార్టీ నిర్ణయాలను పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వివరిస్తారని తెలిపారు.ఆహ్వానితులందరూ సమయానికి హాజరు కావాల్సింది గా తన ప్రకటనలో కోరారు.

# విద్యుత్ ఉద్యోగులు జేపీసీ ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ వద్ద నిరసన

**కెరటం న్యూస్ ఫిబ్రవరి 25 దుమ్ముగూడెం:**



తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దుమ్ముగూడెం మండల విద్యుత్ శాఖ సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో శనివారం ములకపాడు సబ్ స్టేషన్ వద్ద నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా టి ఎస్ పి ఈ జేఏసీ నాయకులు కొలగాని రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యుత్ శాఖ యజమాన్యం విద్యుత్ ఉద్యోగులకు 2022 సంవత్సరము ఏప్రిల్ లో పిఆర్సి ఇవ్వవలసి ఉండగా 11 నెలలు గడుస్తున్న పిఆర్సి ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని వెంటనే పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ నిరసనలలో భాగంగా ఫిబ్రవరి 24 నుండి 28వ తేదీ వరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన మార్చి ఒకటి రెండు తేదీలలో భోజన విరామ సమయంలో విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం ముందు నిరసన మూడు నాలుగు తేదీలలో జిల్లా సర్కిల్ కార్పొరేట్ కార్యాలయం జనరేటింగ్ కార్యాలయం వద్ద నిరసన మార్చి 8 నుండి 13వ తేదీ వరకు నిరాహార దీక్షలు మార్చి 14 , 17, 21 తేదీలలో కే టి పి ఎస్ ఎన్ పి డి సి ఎల్ ఎస్పీడీసీఎల్ కంపెనీ కార్యాలయం వద్ద ధర్నాలు మార్చి 24వ తేదీన హైదరాబాద్ విద్యుత్ సౌదా వద్ద ధర్నా ఆ చేపట్టనున్నట్లు వివరించారు దశలవారే జరిగే ఈ ఆందోళన పోరాట కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉద్యోగులందరూ పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఈ వి మోహన్ రెడ్డి, సబ్ ఇంజనీర్ రాజేష్ సిఐటియు నాయకులు బండారు వెంకటేశ్వర్లు నాయకులు జి గోపి సాగర్ సిబ్బంది ఆర్ నరసింహారావు ఎస్.కె నజీర్ జాషువా సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

# మేలైన పశుపోషణతో అధిక పాల ఉత్పత్తి హెరిటేజ్ డైరీ ఏరియా

**మేనేజర్ సతీష్ రెడ్డి**



**నేలకొండపల్లి,కెరటం న్యూస్**

మేలైన పశు పోషణ ద్వారా పాడి రైతులు అధిక పాల ఉత్పత్తిని సాధించవచ్చునని హెరిటేజ్ డైరీ ఏరియా మేనేజర్ సతీష్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మోటాపురం గ్రామంలో కోదాడ హెరిటేజ్ డైరీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పాల ఉత్పత్తుల పట్ల నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. పాడి పశువులకు దాణ ఏర్పాట్లు పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాలు పోసే ప్రతి రైతు పాల నాణ్యతను బట్టి ధరను నిర్ణయించడం జరుగుతుందన్నారు. హెరిటేజ్ డైరీలో పాలు పోసిన ప్రతి రైతుకు పది రోజులకు ఒకసారి వారి అకౌంట్లోనే డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులు హెరిటేజ్ డైరీని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరీ మేనేజర్ రజనీకాంత్, సూపర్వైజర్ మల్లయ్య, చావా కృష్ణమూర్తి, పాడి రైతులు బెల్లం సుబ్బయ్య, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రేపటినుండి ఆర్లగూడెం ఆర్టిసి బస్సు సర్వీస్ పున ప్రారంభం..

**కెరటం న్యూస్ ఫిబ్రవరి 25 దుమ్ముగూడెం:**

దుమ్ముగూడెం మండలంలో ఏజెన్సీ గ్రామాల ప్రజలకు అందు బాటులో ఉండే విధంగా ఆర్లగూడెం ఆర్టిసి బస్సు సర్వీసుని పున ప్రారంభిస్తున్నట్లు భద్రాచలం ఆర్టిసి డిపో మేనేజర్ రామారావు తెలి పారు గతంలో ఆర్లగూడెం బస్ సర్వీస్ ఈ ప్రాంతంలో సేవలు అందించక రోడ్డు మరమ్మత్తులు కారణంగా గత కొంతకాలంగా ఈ సర్వీస్ నిలిపివేశారు తిరిగి ఈ సర్వీస్ ని ఫిబ్రవరి 27వ తేదీ నుం డి పున ప్రారంభిస్తున్నారు భద్రాచలం బస్టాండ్ నుండి తునికి చెర ్వు రామచంద్రుని పేట చెరువుపల్లి మారాయి గూడెం ఆర్లగూడెం మీదుగా మండల కేంద్రం లక్ష్మీనగరం వెల్లి తిరిగి అదే గ్రామాల మీదుగా భద్రాచలం చేరుకుంటుందని ఆయన తెలిపారు ఆ ప్రాంత ప్రజలు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని తద్వారా ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు